

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టనున్న బస్సు యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం కేసీఆర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. - ఎల్బీనగర్, ఆంధ్రజ్యోతి



నాగార్జునసాగర్ రహదారి పైన గుర్రంగూడ చౌరస్తా నుంచి ఇంజాపూర్ కమాన్ వరకు స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ హరిత ధన్‌రాజ్‌గౌడ్, ఇంజాపూర్ యువజన కాంగ్రెస్ నాయకుడు బొక్క వంశీధర్‌రెడ్డిలు బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్ట్రీట్ లైట్లు వెలిగేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. హయత్‌నగర్, ఆంధ్రజ్యోతి

చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయం

● మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాములుయాదవ్



ఆర్కేపురంలో ఎన్నికల ప్రచారంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు బుధవారం విస్తృతంగా ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములుయాదవ్ మాట్లాడుతూ చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమైందన్నారు. బీజేపీకి కంచుకోటగా తీర్చిదిద్దిన ఆర్కేపురం ప్రజలు మరోసారి పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధీరజ్‌రెడ్డి, కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముంతా రాములు, సుదర్శన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, మహిళా మోర్చా నాయకులు కరుణ, శిల్పారెడ్డి, సుమ, షకీరా పాల్గొన్నారు.



కాలాడేరలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

ఎంఐఎం ఎన్నికల ప్రచారం

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని కోరుతూ మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల బుధవారం అక్బర్‌బాగ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఓటర్లకు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే ఎంఐఎం పార్టీకి ఓటర్లు అండగా నిలవాలని ఈసందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లోని కాలాడేర, ఆడమ్స్ స్కూల్, చాంద్ బీ కా బాడా, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లోని ఓటర్లను స్వయంగా కలిసి ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అక్బర్‌బాగ్ కార్పొరేటర్ సయ్యద్ మిన్హాజుద్దీన్, ఎంఐఎం నాయకులు సయ్యద్ అలీంతోపాటు పలువురు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి

ఘనంగా పోచమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠ

చంపాపేట, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ దుర్గానగర్ కాలనీలో పోచమ్మదేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో అమ్మవారి సింహవాహన బలిపీఠం, పోతలింగం శిఖరం పునఃప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో చీర గణేష్, చీర సురేష్, చీర శివ, ఇమడి బీరప్ప, శ్రీనివాస్, ఓంప్రకాశ్, జంగయ్య, వెంకటేశ్, తిరుమలేష్, బీజేపీ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, నేతలు సందీప్‌రెడ్డి, దశరథగౌడ్, రమేష్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

వధూవరులకు పుస్తె మెట్టెలు అందజేత



వధూవరులకు పుస్తె మెట్టెలు, పెళ్లి దుస్తులను అందజేస్తున్న జగిని శ్రీనివాస్‌గుప్తా దంపతులు

ఎల్బీనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జగిని ఫర్నిచర్ అధినేత జగిని శ్రీనివాస్‌గుప్తా కుమారుడు సూర్య తపస్వి ఓ నిరుపేద జంట వివాహానికి సహాయం అందజేసి తన ఉదారతను చాటారు. సేగోజు రితిక, సీలోజు ప్రదీప్‌చారిల వివాహం బుధవారం కర్మన్‌ఘాట్‌లో జరిగింది. కాగా రితిక కుటుంబ సభ్యులు పెళ్లికి ముందు జగిని శ్రీనివాస్‌గుప్తాను ఆశ్రయించి తమ కుమార్తె వివాహానికి అండగా నిలవాలని కోరగా జగిని శ్రీనివాస్‌గుప్తా, జగిని సూర్య, తపస్వీ, పలబట్ల శివకుమార్ హేమలత, అరుణలు బుధవారం రితిక ప్రదీప్‌చారిల వివాహానికి హాజరై నూతన దంపతులకు పుస్తె మెట్టెలు, పెళ్లి బట్టలు, బీరువా, బియ్యం, వెండి వేంకటేశ్వరస్వామి పాదాలను అందజేశారు.

బంగారు మైసమ్మ ఆలయంలో చోరీకి యత్నం

● పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులు



ఆలయంలోకి ప్రవేశించిన దుండగుడు

సరూర్‌నగర్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని సాయిప్రభుహోమ్స్ కాలనీలో గల బంగారు మైసమ్మ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి దాటాక ఓ దుండగుడు చోరీకి యత్నించాడు. అయితే ఆలయంలోని గ్రిల్ తెరుచుకోకపోవడంతో కర్ర సాయంతో అమ్మవారి మెడలోని నగలు తస్కరించడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగాయని, ఈ దృష్ట్యా పోలీసులు గస్తీ పెంచాలని కోరుతూ బుధవారం సాయిప్రభుహోమ్స్ కాలనీవాసులు మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక(బుధవారం తెల్లవారు జామున 1.30గంటల ప్రాంతంలో) ఓ గుర్తు తెలియని దుండగుడు ఆలయంలోకి ప్రవేశించి, ముందుగా లైట్లు ఆర్పేసి, అనంతరం బయట ఉన్న సీసీ కెమెరాలను సైతం డిస్కనెక్ట్ చేశాడు. అయితే ఆలయం గర్భగుడిలోని కెమెరా అందకపోవడంతో చోరీకి యత్నించిన దృశ్యాలు అందులో రికార్డు అయ్యాయి. గర్భగుడి తలుపు(గ్రిల్) తెరవడానికి ప్రయత్నించి విఫలమైన దుండగుడు.. అనంతరం ఓ పొడవాటి కర్ర సాయంతో అమ్మవారి మెడలోని నగలు తీసుకోవడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో నగలు కిందపడిపోవడంతో నిరాశతో వెళ్లిపోయాడు. బుధవారం ఉదయం విషయం తెలుసుకున్న స్థానికులు మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

ఎల్బీనగర్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 217 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగ 71మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 206 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగ 105 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని పల్లవి 969 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం బీపీసీలో ఎస్. శివాని 908 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఒకేషనల్‌లో జి. మనీషా 902 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాణి మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని పల్లవిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాణి, అధ్యాపకులు

మెరిసిన మలక్‌పేట ప్రభుత్వ కళాశాల బాలికలు

సైదాబాద్ : మలక్‌పేట న్యూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటి అందరి మన్ననలు పొందారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా విద్యార్థినులు మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాల ప్రతిష్ఠను ఇనుమడింపచేశారు. ఎంపీసీలో కళాశాల టాపర్‌గా కడెం శ్రావణికి 986/1000 మార్కులు, బీపీసీలో సానియా బేగం, షాహనాబేగంలకు 940 మార్కులు సాధించారు. సీఈసీలో త్రిషాకు 880, సుమలతకు 855 మార్కులు వచ్చాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సుస్మితకు 463/470, బీపీసీలో నమీరా సుల్తానాకు 417/440, కవితకు 369/400 మార్కులు సీఈసీలో తమన్నాకు 484/500 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. కళాశాల విద్యార్థినులు ప్రథమ సంవత్సరం 229 మంది పరీక్షలకు హాజరు కాగా 83 మంది(36.24శాతం) ఉత్తీర్ణులయ్యారు. రెండవ సంవత్సరం 201 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా 100 మంది(50శాతం) ఉత్తీర్ణులయ్యారు.



శ్రావణి



సానియా బేగం



షాహనా బేగం



గుర్రం సుస్మిత

సత్తాచాటిన చంచల్‌గూడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



మెహరాజ్ ఫాతిమా



మహ్మద్ ఖాజా బాది ఉద్దీన్ హుస్సైన్ సూఫీ

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): చంచల్‌గూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ సీనియర్ విద్యార్థి సయ్యద్ మహ్మద్ హుస్సైన్ 703/1000మార్కులు సాధించి క్లాస్ టాపర్‌గా నిలిచాడు. బైపీసీ సీనియర్ విద్యార్థి మెహరాజ్ ఫాతిమా 833/1000 మార్కులు సాధించారు. బైపీసీ జూనియర్ విద్యార్థి మహ్మద్ ఖాజా బాది ఉద్దీన్ హుస్సైన్ సూఫీ 357/470 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.ఎస్ రాజకుమారి తెలిపారు.

మాస్టర్‌మైండ్స్‌లో ఎంఈసీ విద్యార్థుల ప్రతిభ

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఇంటర్ జూనియర్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ ఎంఈసీ విద్యార్థి కె.లిఖిల్‌కుమార్ 495/500మార్కులతో తమ సత్తా చాటాడు. జి.రిషితాశ్రీ 494/500 మార్కులు, బంగారు పూజన్ 493/500 మార్కులు సాధించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఇంటర్ సీనియర్ ఎంఈసీ ఫలితాల్లో ఎ.కృతిక 985/1000 మార్కులు, ఐ.సాయి మేఘనరెడ్డి 983/1000 మార్కులు, ఆంతోని రాజు 982/1000 మార్కులు సాధించినందుకు కళాశాల హైదరాబాద్ అడ్మిన్ ఇన్‌చార్జిలు ఎస్.ఎం.వలి, ఎస్.వెంకటేశ్వర్‌రావు అభినందించారు.



ఈటల సమక్షంలో బీజేపీలో చేరుతున్న యువకులు



ఈటల సమక్షంలో బీజేపీలో తన అనుచరులతో చేరుతున్న జగదీష్‌యాదవ్

బీజేపీలో జోరుగా చేరికలు

సరూర్‌నగర్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిడి శూరకర్ణారెడ్డి, మీర్‌పేట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి ఆధ్వర్యంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల వారికి కాషాయ కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఊహించని రీతిలో 12కు పైగా సీట్లు సాధించి తీరుతుందని అన్నారు. బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో నాయకులు నారోజు కుమారస్వామి, రాజేశ్‌చారి, వీరాచారి, శ్రీనివాస్, రేణుక, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఘర్‌వాపసీలో భాగంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ గున్నాల సునీతాయాదవ్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ సమక్షంలో తిరిగి బీజేపీలో చేరారు. వారికి ఈటల రాజేందర్ పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. మౌలాలి డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు పూలపల్లి జగదీష్‌యాదవ్ గతంలో బీఆర్ఎస్‌లో తన అనుచరులతో కలిసి చేరారు. కాగా బీఆర్ఎస్‌లో వారి సిద్ధాంతాలు నచ్చక మాతృసంస్థలోకి ఘర్‌వాపసీ పిలుపులో భాగంగా బుధవారం బీజేపీలోకి వచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్, చంద్రశేఖర్ యాదవ్, డిఎన్ వెంకటేష్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో..



ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ తదితరులు

మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మల్కాజిగిరి కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్, నాయకులు రాంబాబు ఆధ్వర్యంలో గీతానగర్‌లో బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, వెంకటేష్‌గౌడ్, జస్వంత్, సత్యనారాయణ, సీమా శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామంతాపూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శాగ రవీందర్ బుధవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌కు ఆయనకు కాషాయ కండువాతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు బాలచందర్, బుర్రా రాజేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావు, జగదీష్, జగన్‌యాదవ్, రేవు నర్సింహ్మా, బీరప్ప, కుమార స్వామి, బాలకృష్ణ, వెంపటి శ్రీనివాస్, సురేష్, ఉపేందర్, నాగేష్, ఆనంద్, లింగం, స్వర్ణ షిండే తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

మల్కాజిగిరిలో సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

● మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

వనస్థలిపురం, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్‌లోని పెద్ద చెరువు, సహార ఎస్టేట్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి జీహెచ్‌ఎంసీ వేసవి శిక్షణా శిబిరాలు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ వేసవి శిక్షణా శిబిరాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మే 15 వరకు కొనసాగనున్న శిబిరాల్లో 44 క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 915 కేంద్రాల్లో శిబిరాలు జరగనున్నాయి. 789 మంది కోచ్‌లు క్రికెట్, హాకీ, కబడ్డీ, స్కేటింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్ తదితర క్రీడల్లో శిక్షణ ఇస్తారు. 6 నుంచి 16 యేళ్ల వయసున్న పిల్లలు శిబిరాల్లో పాల్గొనేందుకు అర్హులు. క్రీడను బట్టి రూ.10 నుంచి రూ.50 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్ ద్వారా జీహెచ్‌ఎంసీ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని బల్దియా వర్గాలు సూచించాయి.

అవినీతి రహిత అభ్యర్థులను ఎన్నుకోవాలి

● అవినీతి నిర్మూలన కమిటీ జాతీయ పరిశీలకుడు ఎంబీ పతి

అబ్దుల్లాపూర్‌మెట్: పార్లమెంట్ ఎన్నికల్లో అవినీతి రహిత అభ్యర్థులను ఎన్నుకోవాలని అవినీతి నిర్మూలన కమిటీ జాతీయ పరిశీలకుడు ఎంబీ పతి, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం కిరణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతిఒక్క పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తన ఓటు హక్కును వినియోగించుకుని అవినీతి రహిత అభ్యర్థిని ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఓటు అనే ఆయుధంతో అవినీతి పరులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

రౌడీషీటర్ అరెస్ట్



అబిద్

జీడిమెట్ల, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, రెవెన్యూ అధికారులపై దాడులకు పాల్పడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్, భూకబ్జాదారుడు షేక్ అబిద్‌ను జగద్గిరిగుట్ట పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ అబిద్(35) గతంలో షాపూర్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకుని జీవించేవాడు. కొన్నేళ్లుగా గాజులరామారం ప్రాంతంలోని 329 బై 1,342 సర్వే నంబర్‌లలోని ప్రభుత్వ భూమిని పేదలకు విక్రయించి కోట్ల రూపాయలు సంపాదించాడు. ఇటీవల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను తొలగించడంతో అబిద్ ద్వారా మోసపోయిన బాధితులు జగద్గిరిగుట్ట పోలీసులను ఆశ్రయించి కేసులు పెట్టారు. తమకు న్యాయం చేయాలని, తమ నుంచి తీసుకున్న లక్షల రూపాయలు తిరిగి ఇవ్వమంటే చంపేస్తామని బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. 58, 59జీఓల కింద రెగ్యులర్ చేయిస్తానని పెద్దఎత్తున డబ్బులు తీసుకుని ప్రజలను మోసం చేసినట్టు పోలీసులు గుర్తించారు. అతడిపై ఇప్పటికే 16 కేసులునమోదు అయ్యాయి. దీంతో అబిద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ పేర్కొన్నారు.

మతం పేరుతో మనుషుల మధ్య చిచ్చుపెట్టే బీజేపీని తిరస్కరించాలి

● టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాతారెడ్డి



అల్మాస్‌గూడలో ఎన్నికల ప్రచారంలో పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఎన్నికలు రాగానే మతం జపం చేస్తూ మనుషుల మధ్య చిచ్చుపెట్టే బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో తిరస్కరించి ఓటుతో బుద్ధి చెప్పాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి అల్మాస్‌గూడలోని పలు కాలనీల్లో పార్టీ నాయకులతో కలిసి పర్యటించి, చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ నినాదంతో బీఆర్ఎస్, మతం పేరుతో బీజేపీ ఓట్ల కోసం కుయుక్తులు పన్నుతున్నాయని, వాటి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థిని మంచి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, పార్టీ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుమలేశ్, నాగేందర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, యాదయ్యగౌడ్, బాలమణి, అఫ్జల్, విఘ్నేశ్‌రెడ్డి, రాకేశ్, భాస్కర్‌రెడ్డి, గిరిముది రాజ్, మహ్మద్ పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలి

● మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి



బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న తీగల కృష్ణారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలంతా సమష్టిగా పనిచేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు తీగల కృష్ణారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డిలు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరూర్‌నగర్ ఆర్కేపురం డివిజన్లలో పార్టీని తిరుగులేని శక్తిగా నిలుపుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు బేర బాలకిషన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, డివిజన్ అధ్యక్షులు శంకర్‌యాదవ్, సుదర్శన్ ముదిరాజ్, రాఘవేందర్‌గుప్తా, ధన్‌రాజ్‌గడ్, జంగారెడ్డి, షఫీ, కిషోర్, నర్సింహగౌడ్, నాగమణి, రాము, లక్ష్మణ్, భాస్కర్‌రెడ్డి, శివకుమార్, సతీష్ యాదవ్, భాగ్య, నగేష్‌గౌడ్, సుశీల పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు

● తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఖాళీ..?

హయత్‌నగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి, ఆయన సతీమణి 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి, మునగనూర్ మాజీ ఎంపీటీసీ నక్క శ్రవంతి రమేష్‌గౌడ్, మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరినాయక్‌తో పాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసంలో వారంత కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, హరిత ధన్‌రాజ్‌గౌడ్, వంశీధర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ వేముల స్వాతి

ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి..

తుర్కయంజాల్ మున్సిపాలిటీకిచెందిన సీనియర్ నాయకులు ఒక్కొక్కరు మెల్లగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటిస్తూ వారంతా ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలువగానే బీఆర్ఎస్‌కు చెందిన 19వ వార్డు కౌన్సిలర్ కవిత శేఖర్‌గౌడ్, ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడైన ఇంజాపూర్‌కు చెందిన నోముల కృష్ణగౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కొత్తకుర్మ సత్తయ్య, ఇంజాపూర్‌కు చెందిన కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, కమ్మగూడకు చెందిన ప్రేంకుమార్‌తో పాటు అనేక మంది వార్డు స్థాయి నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. త్వరలో మరి కొంత మంది కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది.

అప్పుడు వ్యతిరేకించిన వారే ఇప్పుడు కాంగ్రెస్‌లోకి

అసెంబ్లీ ఎన్నికలకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డిని, కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించిన వారే రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరడానికి ముందు వరుసలో నిలిచున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పరిస్థితి అధ్వానంగా మారింది. ఏకంగా బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో చేరడంతో బీఆర్ఎస్ పరిస్థితి మరింత అధ్వానంగా మారింది.

వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ నాయకులు..?

కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులు కొందరు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ల చేరికను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికలకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డిని పూర్తిగా వ్యతిరేకించిన వారిని ఎందుకు చేర్చుకుంటున్నారని అధిష్ఠానంతో వాగ్వాదానికి దిగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులను చేర్చుకోవద్దని సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ వారందరిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడం పట్ల వారు నిరుత్సాహంగా ఉన్నారు. కొన్ని వార్డుల్లో రాజకీయ ప్రత్యర్థులు కూడా ఒకే గూటికి రావడంతో పరిస్థితి ఎలా ఉండబోతుందోనన్న ప్రశ్న తలెత్తుతుంది.